GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 సంచిక : 210 ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ మంగళవారం 21-01-2025 పేజీలు : 3

## అమెరికాలో కాల్పుల కలకలం

- హైదరాబాద్ యువకుడి మృతి

**టి మీడియా, జనవరి20,హైదరాబాద్:**



అమెరికాలో కాల్పుల కలకలం – హైదరాబాద్ వాసి మృతి – కన్నీరుమున్నీరుగా : అమెరికాలో కాల్పుల కలకలం రేగింది. దుండగుడు జరిపిన కాల్పుల్లో హైదరాబాద్‌కు చెందిన ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. హైదరాబాద్ చైతన్యపురి పరిధిలోని ఆర్కేపురం గ్రీన్ హిల్స్ కాలనీకి చెందిన కొయ్యాడ చంద్రమౌళి కుమారుడు రవితేజ మరణించాడు. అతడి మరణ వార్త విని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వీలైనంత త్వరగా తన కుమారుడి మృతదేహాన్ని ఇంటికి రప్పించాల్సిందిగా తండ్రి కోరాడు. 2022 మార్చిలో అమెరికా వెళ్లిన రవితేజ మాస్టర్స్ పూర్తి చేసి ఉద్యోగం వెతుక్కుంటున్నాడు. వాషింగ్టన్‌లో దుండగుల కాల్పుల్లో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు.

## ట్రంప్ రివెంజ్ తీర్చుకోకుండా బైడెన్ స్కెచ్

- చివరి క్షణాల్లో పలువురికి క్షమాభిక్ష
- చివరి గంటల్లో కీలక నిర్ణయం



3లో..



## శబరిమల ఆలయం మూసివేత

2లో..

# రియల్ ఎస్టేట్ టైకూన్ టు ప్రెసిడెంట్

- డొనాల్డ్ ట్రంప్ జీవితంలో కీలక మలుపులెన్నో

**టీ మీడియా, జనవరి 20, ఢిల్లీ :**

ఏటికి ఎదురీదడం, ఆయన తత్వంతెంపరితనం ఆయుధం. వాటినే అస్త్రాలుగా మల్చుకొని అగ్రరాజ్య అధినేతగా రెండు సార్లు విజయం సాధించారు. ఆయనే డొనాల్డ్ ట్రంప్. తన దూకుడుతో రియల్ ఎస్టేట్ టైకూన్‌గా ఎదిగిన ట్రంప్ రాజకీయ రంగంలో మరింత దుందుడుకు వైఖరితో అమెరికన్ల హృదయా లు కొల్లగొట్టారు. ఎన్నో ఆరోపణలు, మరెన్నో కేసులు ఎదు ర్కొంటున్నప్పటికీ, ఏమాత్రం వెనకడుగు వేయకుండారెట్టించిన మొండిధైర్యంతో రెండోసారి అమెరికా పీఠాన్ని అధీష్ఠించారు.

### అల్లరి చేష్టల వల్ల మిలటరీ స్కూల్‌కు

అగ్రరాజ్యం అధ్యక్ష ఎన్నికల్లో మూడుసార్లు పోటీచేసి రెండుసార్లు జయభేరి మోగించిన డొనాల్డ్ ట్రంప్ రియల్ ఎస్టేట్ వ్యాపారం నుంచి రాజకీయ రంగంలోనూ తనదైన ముద్ర వేశారు. 1946 జూన్ 14న రియల్ ఎస్టేట్ దిగ్గజం ఫ్రెడ్ ట్రంప్, మేరీ అన్నే దంపతులకు నాలుగో సంతానంగా డొనాల్డ్ జన్మించారు. చిన్నప్పటి నుంచే తన కొంటె చేష్టలతో చిచ్చరపిడుగు అనే పేరు తెచ్చుకున్నారు. పాఠశాలలో డొనాల్డ్ అల్లరి తట్టుకోలేక ఉపాధ్యాయులు చేతులెత్తేయగా, 13వ ఏట ట్రంప్‌ను ఆయన తల్లిదండ్రులు మిలిటరీ అకాడమీలో చేర్చారు. తర్వాత పెన్సిల్వేనియా యూనివర్సిటీ నుంచి డిగ్రీ పట్టా పొందిన ట్రంప్ తన అన్నయ్య పైలట్ వృత్తిని ఎంచుకోవడం వల్ల తండ్రి వ్యాపారమైన రియల్ ఎస్టేట్ రంగంలో అడుగు పెట్టారు. తన సోదరుడు మద్యానికి బానిసై 43వ ఏట ప్రాణాలు కోల్పోవడం ట్రంప్‌ను కలచివేసింది. ఫలితంగా ట్రంప్ ఆల్కహాల్, సిగరెట్లను పూర్తిగా మానేశారు.

### వ్యాపారం కోసం తండ్రి నుంచే రుణం

తండ్రి వారసత్వాన్ని అందుకున్నప్పటికీ సొంతంగా తానేంటో నిరూపించుకోవాలన్నది ట్రంప్ అభిమతం. ఈ క్రమంలో



మిలియన్ డాలర్లను తన తండ్రి నుంచి రుణంగా తీసుకొని రియల్ ఎస్టేట్ కంపెనీలో అడుగు పెట్టారు. న్యూయార్క్ సిటీలో కొన్ని టౌన్‌షిప్‌లు నిర్మిస్తూ క్రమంగా ఎదిగారు. 1971 నాటికి కంపెనీపై పూర్తి పట్టు సాధించారు. 1999లో ట్రంప్ తండ్రి మరణించిన తర్వాత కంపెనీని పరుగులు పెట్టించారు. పెద్దపెద్ద రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు చేపట్టి విజయం సాధించారు. అట్లాంటిక్ సిటీ, చికాగో, లాస్ వేగాస్‌తోపాటు తుర్కియే, ఫిలిప్పీన్స్ వంటి దేశాల్లో పెద్దపెద్ద హోటళ్లు, టవర్లు, కేసినోలు, గోల్ఫ్ కోర్సులు అభివృద్ధి చేశారు.

### యాక్టరే కాదు రచయిత కూడా

అనంతర కాలంలో వినోద రంగంలోనూ అడుగుపెట్టిన ట్రంప్– మిస్ యూనివర్స్, మిస్ యూఎస్?ఏ, మిస్ టీన్ యూఎస్?ఏ వంటి అందాల పోటీలు నిర్వహించారు. ఎన్?బీసీ రియాల్టీ షో కూడా నిర్వహించారు. తన హావభావాలతో తుంటరిగా కనిపించే డొనాల్డ్ ట్రంప్‌లో రచయిత కూడా దాగున్నారు. చాలా పుస్తకాలు రచించిన డొనాల్డ్ కొన్ని సినిమాల్లో కూడా నటించారు. రెజ్లింగ్‌లోనూ సందడి చేసిన ట్రంప్ మద్యం నుంచి నెక్ టైల వరకూ అనేక వ్యాపారాల్లోనూ ప్రవేశించారు. తర్వాత కాలంలో అనేక ఒడిదొడుకులు ఎదుర్కొన్న ట్రంప్ పలు సందర్భాల్లో దివాలా తీసే పరిస్థితి వరకూ వెళ్లారు. ఈ క్రమంలో ట్రంప్ స్టీక్స్, ట్రంప్ యూనివర్సిటీ కుప్పకూలాయి. డొనాల్డ్ ట్రంప్ కుటుంబ నేపథ్యం కూడా ఆసక్తికరంగా ఉంటుంది. ఆయన మూడు పెళ్లిళ్లు చేసుకున్నారు. మొదటి భార్య ఇవాన జెల్‌నికోవా చెక్‌రిపబ్లిక్ అథ్లెట్. ఆమె మోడలింగ్ కూడా చేశారు. ట్రంప్, ఇవాన దంపతులకు ముగ్గురు సంతానం డొనాల్డ్ జూనియర్, ఇవాంక, ఎరిక్. ట్రంప్, ఇవాన దంపతులు 1990లో విడిపోయారు. 1993లో హాలీవుడ్ నటి మార్లా మాపిల్స్‌ను ట్రంప్ వివాహమాడారు. వారికి ఓ బాలిక జన్మించాక 1999లో విడిపోయారు. 2005లో ప్రస్తుత భార్య మెలానియాను పెళ్లి చేసుకున్నారు. వారికి బారన్ విలియమ్ ట్రంప్ అనే కుమారుడు జన్మించాడు. ప్రస్తుతం అతని వయసు 18 ఏళ్లు. తన జీవిత ప్రస్థానంలో ట్రంప్ అనేక ఆరోపణలు ఎదుర్కొన్నారు. లైంగిక వేధింపులు, వివాహేతర సంబంధాల ఆరోపణలు ఆయన్ను వెంటాతూనే ఉన్నాయి. కొన్ని కేసుల్లో జరిమానాలు కూడా చెల్లించారు. మరికొన్ని ఇప్పటికీ కొనసాగుతున్నాయి.

### రాజకీయ ప్రస్థానం

రిఫామ్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ 2000లో రంగంలోకి దిగారు. 2012నాటికి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా తెరపైకి వచ్చారు. 2016 అధ్యక్ష ఎన్నికల్లో హిల్లరీ క్లింటన్‌తో తలపడి అమెరికా 45వ అధ్యక్షుడిగా గెలిచారు. 2017 జనవరి 20న అమెరికా 45వ అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణం చేశారు. 2017 నుంచి 2021 వరకూ తన నాలుగేళ్ల పాలనలో ట్రంప్ అనేక వివాదాస్పద, సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. 2020లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో బైడెన్ చేతిలో ఓడిపోయారు. 2021 జనవరి 6న తన అనుచరులతో భారీ ర్యాలీ, క్యాపిటల్ హిల్‌పై దాడి వల్ల ట్రంప్ అభిశంసన ఎదుర్కోవాల్సి వచ్చింది. అభిశంసన తీర్మానాన్ని ఎదుర్కొన్న మూడో అమెరికా అధ్యక్షుడిగా ఉన్నారు. 2024నాటికల్లా మరోసారి రిపబ్లికన్ల తరఫున అధ్యక్ష ఎన్నికల బరిలోకి ట్రంప్ దూకారు. నాలుగు క్రిమినల్ కేసులు సహా మొత్తం 91 అభియోగాలు ఎదుర్కొంటూనే అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచారు. 2024 అధ్యక్షల్లో డెమొక్రట్ల పార్టీ నుంచి పోటీ చేసిన కమలా హారిస్?పై? ట్రంప్ అమెరికా 47వ అధ్యక్షుడిగా గెలిచారు



## జ్యూరిచ్‌లో కలుసుకున్న తెలుగు రాష్ట్రాల సీఎంలు

- రాష్ట్ర అభివృద్ధిపై చర్చ
- ప్రపంచ ఆర్థిక సదస్సు కుహాజరు

**టి మీడియా, జనవరి20,హైదరాబాద్:**



దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్విట్జర్లాండ్?లోని జ్యూరిచ్? ఎయిర్?పోర్టులో కలుసుకున్నారు. తెలంగాణసీఎం రేవంత్ రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్కడ కాసేపు మాట్లాడుకున్నారు. రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, వివిధ పెట్టుబడులపై ఇద్దరు ముఖ్యమంత్రులు కాసేపు చర్చించుకున్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు అక్కడి ప్రవాస తెలుగు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈనెల 23 వరకు రేవంత్ రెడ్డి దావోస్?లో పర్యటించనున్నారు. దేశ, విదేశాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తలతో తెలంగాణ రైజింగ్ బృందం చర్చించనుంది. మరోవైపు జ్యూరిచ్ పర్యటనలో చంద్రబాబు వెంట కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, అధికారులు ఉన్నారు. ఇవాళ పెట్టుబడిదారులతో చంద్రబాబు బృందం సమావేశం కానుంది.



## కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార కేసు

- దోషికి జీవిత ఖైదు

**అత్యంత అరుదైన కేసు కాదన్న కోర్టు**

**టి మీడియా, జనవరి20,కోల్‌కతా :**

దేశవ్యాప్తంగా పెను సంచలనం రేపిన కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచారం కేసులో దోషి సంజయ్ రాయ్‌కు సీల్దా కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఈ కేసులో

3లో..

## రాష్ట్ర ప్రాజెక్టులకు ఆర్థిక సాయం

- అనుమతులు ఇప్పించండి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి డిప్యూటీ సీఎం భట్టి విజ్ఞప్తి

**టి మీడియా, జనవరి20, కోణార్క్:**

రాష్ట్రానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం,అనుమతులుఇప్పించేందుకుసహకరించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. సోమవారం ఒడిస్సా రాష్ట్రం కోణార్క్ లో జరుగుతున్న మూడవ జాతీయ మైనింగ్ మంత్రుల సమావేశంలో భాగంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టుల ఆర్థిక అంచనాలు, అనుమతులతో కూడిన లేఖను కిషన్ రెడ్డికి కోణార్క్ లో డిప్యూటీ సీఎం అందజేశారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన అభివృద్ధి ప్రాజెక్టులను మీ పరిశీలనకు, అవసరమైన చర్యలు తీసుకోవడానికి మీకు తెలియజేయాలని కోరుకుంటున్నానని ఆలేఖలో డిప్యూటీ సీఎం కోరారు.

### ప్రాంతీయ రింగ్ రోడ్

2016లో కేంద్ర రహదారుల మంత్రిత్వ శాఖ ఈ ప్రాజెక్టును “సూత్రప్రాయంగా” ఆమోదించింది. 2022 జూలై 3న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు విజయ సంకల్ప సభలో 350 కిలోమీటర్ల ప్రాంతీయ రింగ్ రోడ్ నిర్మాణాన్ని ప్రస్తావించారు. ప్రాజెక్టు వ్యయం: ?34,367.62 కోట్లు, వివరాలు: ఉత్తర మరియు దక్షిణ కారిడార్లకు కేంద్రం ఆర్థిక ఆమోదం ఇప్పటికీ ఇవ్వలేదు. భూమి సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం 50% ఖర్చును భరించడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.



### రేడియల్ రోడ్ అభివృద్ధి

హైదరాబాద్ మెట్రో కారిడార్‌లోని 10 కొత్త గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్ల అభివృద్ధి ద్వారా నగర విస్తరణకు ప్రణాళిక రూపొందించారు. ప్రాజెక్టు వ్యయం: ?45,000 కోట్లు,మెట్రో రైల్ ఫేజ్–2 హైదరాబాద్ మెట్రో ఫేజ్–2కు సంబంధించి మొత్తం 76.4 కి.మీ మేర కొత్త కారిడార్లను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించాము. ప్రాజెక్టు వ్యయం: ?24,269 కోట్లు.మూసీ నది తీరాభివృద్ధి :మూసీ నదికి పునరుజ్జీవన ప్రాజెక్టు, బాపు ఘాట్ వద్ద గాంధీ సరోవర్ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు.ప్రాజెక్టు వ్యయం: ?14,100 కోట్లు.గోదావరి–మూసీ నదుల

మిగతా 3లో..



## రాష్ట్రం వైపు ప్రపంచ దేశాలు

3లో..



## ‘పచ్చటి పొలాల్లో విమానాశ్రయమా?

- విజయ్ ఫీల్డ్ పాలిటిక్స్ షురూ
- డీఎంకే ప్రభుత్వంపై విమర్శలు

**టీ మీడియా, జనవరి 20, కాంచీపురం:**

అభివృద్ధికి తాను ఎప్పుడూ వ్యతిరేకం కాదని సినీనటుడు, తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ స్పష్టం చేశారు. కానీ సారవంతమైన వ్యవసాయ భూముల్లో ఎయిర్? పోర్టు నిర్మించడం సరైనది కాదని అన్నారు. సహజ వనరుల రక్షణ తమ పార్టీ సూత్రమని తెలిపారు. తమిళనాడు కాంచీపురం జిల్లాలోని పరందూరు పరిసర ప్రాంతాల్లో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణాన్ని తామ వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. ఎయిర్?పోర్టు ప్రాజెక్టుకు వ్యతిరేకంగా నిరసనలు

మిగతా 3లో..

## అటల్ పెన్షన్ యోజన రూ.10వేలకు పెంపు

- బడ్జెట్ 2025లో ప్రకటించే అవకాశం

**టి మీడియా, జనవరి20, ఢిల్లీ:**

కేంద్ర ప్రభుత్వం అటల్ పెన్షన్ యోజన (ఏపీవై) కింద ఇచ్చే కనీస పింఛన్‌ను రూ.10,000కు పెంచే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ప్రతిపాదన ఆమోదానికి సిద్ధంగా ఉందని, బహుశా ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్ 2025లో దీనిని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.’అటల్ పెన్షన్ యోజన కింద ఇచ్చే కనీస పింఛన్‌ను రెట్టింపు చేసే ప్రతిపాదన దాదాపు ఆమోదానికి సిద్ధంగా ఉంది. దీనిని 2025 బడ్జెట్లో ప్రకటించే అవకాశం ఉంది. దీని ద్వారా చందాదారులకు కాస్త ఆర్థిక స్థిరత్వం, భద్రత ఏర్పడతుంది’ అని ఓ ప్రభుత్వాధికారి చెప్పినట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి.

**అటల్ పెన్షన్ యోజన అంటే ఏమిటి** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2015 మే 9న అటల్ పెన్షన్ యోజన పథకాన్ని ప్రారంభించారు. పేదలు, అసంఘటిత రంగంలోని కార్మికులకు వృద్ధాప్యంలో ఆర్థిక భద్రతను కల్పించడమే లక్ష్యంగా ఈ సామాజిక భద్రతా

మిగతా 3లో..



# శబరిమల ఆలయం మూసివేత

- దర్శించుకున్న 53 లక్షల మంది భక్తుల

**టీ మీడియా, జనవరి 20, శబరిమల:**
కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో మండలపూజ, మకరవిలక్కు సీజన్ వైభవంగా ముగిసింది. దీంతో ఆలయాన్ని సోమవారం ఉదయం మూసివేసినట్లు ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు(టీడీబీ) అధికారులు తెలిపారు. 2024-25 తీర్థయాత్ర సీజన్‌లో భక్తులు భారీ సంఖ్యలో అయ్యప్పను దర్శించుకున్నారని వెల్లడించారు. పందలం రాజకుటుంబ ప్రతినిధి త్రికేత్తనాల్ రాజరాజ వర్మ అయ్యప్ప దర్శనం చేసుకున్న తర్వాత సోమవారం ఉదయం 6.30 గంటలకు ఆలయాన్ని మూసివేశామని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు.





### ఆలయానికి పోటెత్తిన భక్తులు

శబరిమలలోని అయ్యప్ప ఆలయానికి ఈ సీజన్‌లో భక్తులు పోటెత్తారు. రోజుకు లక్షలాది మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నారు. మొత్తం 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప దర్శనం చేసుకున్నట్లు ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు తెలిపింది. సోమవారం ఉదయం 5 గంటలకు ఆలయాన్ని తెరిచి, తూర్పు మండపంలో గణపతి హెూమం చేశామని వెల్లడించింది. ఆ తర్వాత మేల్శాంతి అరుణ్ కుమార్ నంబూద్రి అయ్యప్ప విగ్రహానికి విభూతాభిషేకం నిర్వహించి, దానిని రుద్రాక్షలతో అలంకరించారని ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు పేర్కొంది. హరివరాసనం పారాయణం తర్వాత మేల్శాంతి ఆలయ దీపాలను ఆర్పి గర్భగుడిని అధికారికంగా మూసివేశారని టీడీబీ ప్రకటించింది. ఆపై ఆలయ తాళాలను రాజకుటుంబ సభ్యుడికి అప్పగించినట్లు వెల్లడించింది. "18 పవిత్ర మెట్లు దిగిన తర్వాత సంప్రదాయ వేడుకలు పూర్తయ్యాయి. పందలం రాజకుటుంబ సభ్యుడు, దేవస్వమ్ ప్రతినిధులు, మేల్శాంతి సమక్షంలో ఆలయ తాళాలను శబరిమల పరిపాలనాధికారి బిజు వీ నాథ్‌కు ఇచ్చారు. ఆ తర్వాత రాజ ప్రతినిధి, అయన పరివారం పందలం ప్యాలెస్‌కు బయలుదేరారు. తిరువాభరణం ఊరేగింపు జనవరి 23న పందలం చేరుకోనుంది" అని టీడీబీ పేర్కొంది.

### శబరిమలలో సోలార్ విద్యుత్ ప్లాంట్

అలాగే శబరిమలలో సౌర విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది. ప్రపంచంలోనే పూర్తిగా సౌరశక్తితో నడిచే మొదటి విమానాశ్రయంగా ప్రసిద్ధి చెందిన కొచ్చి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (సీఐఏఎల్) సాంకేతిక సహకారంతో ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ విషయంపై టీడీబీ అధికారులు ఆదివారం సన్నిధానంలో సీఐఏఎల్ ఎండీ సుహాస్ చర్చించారు. శబరిమలలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుపై ప్రాథమిక చర్చలు జరిపామని టీడీబీ అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ తెలిపారు. సీఎస్ఆర్ నిధులను ఉపయోగించి సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని టీడీబీ యోచిస్తోందని పేర్కొన్నారు.

## కారుని ఢీ కొట్టిన ట్రావెల్స్ బస్సు

- దంపతులు మృతి

**టీ మీడియా, జనవరి 20, రేణిగుంట:**
ఏపీలోని తిరుపతి జిల్లా రేణిగుంట-కడప జాతీయ రహదారిపై వెళుతున్న కారును ఓ ప్రైవేటు ట్రావెల్స్? బస్సు ఢీ కొట్టింటి. ఈ ఘటన సోమవారం (జనవరి 20న) చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో సంగారెడ్డి జిల్లా పటాన్?చెరుకు చెందిన దంపతులు సందీప్? షా(45), అంజలీదేవీ(40) ప్రాణాలు విడిచారు. దీంతో వారి ఇంటి వద్ద విషాదఛాయలు అలుముకున్నాయి.



వివరాల్లోకి వెళితే సంగారెడ్డి జిల్లా పటాన్?చెరులో నివాసం ఉంటున్న సందీప్ షా అనే వ్యక్తి తన కుటుంబంతో కలిసి తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రానికి వెళ్లి తిరిగి వస్తుండగా కుక్కల దొడ్డి మండమూరి మధ్య వీరి కారుని ఓ ప్రైవేటు ట్రావెల్ బస్సు ఢీ కొట్టింది. బిహార్?కు చెందిన సందీప్ షా తల్లిదండ్రులు బతుకుతెరువు కోసం సంగారెడ్డి జిల్లా పటాన్?చెరుకు వచ్చి కొన్నేళ్ల క్రితం స్థిర పడ్డారు. సందీప్ షా ఇక్కడే వ్యాపారాలు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. పటాన్?చెరు సమీపంలోని సీతారాంపురం కాలనీలో వీరు ఓ అపార్ట్?మెంట్?లో అద్దెకు ఉంటున్నారు.పుణ్యక్షేత్రాల దర్శనం కోసం : రెండ్రోజుల క్రితం సందీప్ షా, అతని భార్య అంజలీ దేవి తమ ముగ్గురు పిల్లలతో ప్రముఖ పుణ్యక్షేత్రాల దర్శనానికి వెళ్లారు. దానిలో భాగంగా తిరుమల తిరుపతి, తిరుచానూరు, అరుణాచలం, కాణిపాకం పుణ్యక్షేత్రాలు దర్శించుకుని తిరిగి పటాన్?చెరుకు బయలుదేరారు. ఈ నేపథ్యంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది.మృతుడు సందీప్ షా పెద్ద కూతురు చంచలా షా పరిస్థితి విషమంగా ఉన్నట్లు తమ బంధువులు చెబుతున్నారు. ఈ ప్రమాదం నుంచి చిన్న కూతురు సోనాలి షా, రుద్రప్రతాప్ షా ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదం గురించి తెలిసి సందీప్ షా ఇంటి వద్ద విషాద ఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులు ఉన్నప్పటికీ వృద్ధులు కావడంతో తమ కుమారుడు చనిపోయాడని వారికి చెప్పలేక, మృతదేహాలు వచ్చేవరకు ఎవరూ ఇంటికి కూడా వెళ్లకుండా ఈ విషయాన్ని వారికి చెప్పలేదు. అయితే డ్రైవర్ నరేష్ కుమార్?ను తీసుకెళ్లినప్పటికీ అతన్ని వెనక కూర్చోబెట్టి సందీప్ షా డ్రైవింగ్ చేస్తున్న క్రమంలోనే ఈ ప్రమాదం జరిగినట్లుగా సమాచారం తెలిసింది.

# మున్సిపాలిటీ చట్టాలను అవహేళన చేస్తున్న కమిషనర్

**టీ మీడియా, జనవరి 20, వనపర్తి బ్యూరో :**
మున్సిపాలిటీ చట్టాలను అవహేళన చేస్తున్న వనపర్తి మున్సిపల్ కమిషనర్. వనపర్తి మున్సిపల్ సమావేశ మందిరంలోకి ఇతరులను పిలిపించి మాట్లాడించిన వైనం. జిల్లా కలెక్టర్ ఇదేమి చోద్యం ప్రజావాణిలో అఖిలపక్ష ఐక్యవేదిక ఎన్నిసార్లు విన్నవించుకున్నా మీరు చర్యలు తీర్చుకోవడం లేదు. ప్రజల సమస్యలు బయటకు తెలుస్తాయని పత్రికా, మీడియా విలేకరులను మున్సిపల్ సమావేశం జరిగే గదిలోకి నిషేధించిన ప్రభుత్వం కౌన్సిలర్ల భర్తలను, కుటుంబ సభ్యులను ఎలా అనుమతిస్తారు. మున్సిపల్ సమావేశాలలో సభ్యులు అధికారులు తప్ప వేరే వారికి అవకాశం ఉండదు కానీ మొన్న జరిగిన మున్సిపల్ సమావేశంలో కొందరు వ్యక్తులను అనుమతించి వారితో మాట్లాడించడం నేరం కాదా గతంలో మున్సిపల్ సమావేశాలు జరుగుతున్న సమయంలో కౌన్సిలర్ల భర్తలను



ఆమడ దూరంలోనే ఆపేసేవారు. కానీ ఇప్పుడు ఏకంగా కౌన్సిలర్ భర్తలను వారి కుటుంబ వ్యక్తులను అనుమతించి, వారితో తిట్ల పురాణాలు చేయించినదెవరు. ఈ సమావేశానికి బాధ్యులు ఎవరు. అసలు మున్సిపాలిటీ అనేది మురికిపాలిటీ చేసిన క్రమంలో ఈ సమావేశం చూస్తే ఏమని పేరు పెట్టాలో తెలియడం లేదంటున్నారు మేదావులు.
వనపర్తి పట్టణానికి సేవలు అందించే మున్సిపాలిటీని , ఈ కౌన్సిల్ మొత్తంలో ఇష్టానుసారంగా ఉపయోగించే కూరగాయల మార్కెట్ లా తయారు చేస్తున్నది ఎవరు కొందరి అవినీతి అరాచక అడ్డాగా మారుస్తున్నది ఎవరు? జిల్లా కలెక్టర్ దీనిపై చర్యలు తీసుకుని దీనికి బద్యులైన వారిని శిక్షించాలని, గత కొంతకాలంగా జరుగుతున్న అవినీతిని కూడా అరికట్టాలని వాటిపై విచారణ చేయాలని దానిపై సమగ్రంగా తగు సాక్షాలు అందిస్తామని అఖిలపక్ష ఐక్యవేదిక కోరుతున్నది.

## ఐహెచ్ఆర్ఓ రాష్ట్ర సెక్రటరీగా జిల్లా వాసి

**టీ మీడియా, జనవరి 20, వనపర్తి బ్యూరో :**
హైదరాబాదులో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో ఆర్గనైజేషన్ ( ఐ హెచ్ ఆర్ ఓ ) డా.. నిమ్ సింగ్ ప్రేమి వరల్డ్ చైర్మన్న రాష్ట్ర హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ , మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్. జి చంద్రయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ రాష్ట్ర సెక్రటరీగా వనపర్తి జిల్లాకు చెందిన జిటి. శ్యామ్ ను నియమిస్తూ డా.. నిమ్ సింగ్ ప్రేమ్ వరల్డ్ చైర్మన్ రాష్ట్ర హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలంగాణ స్టేట్ చైర్మన్ కొమ్ము అగ్రిప్ప , ఆర్గనైజేషన్ సౌత్ ఇండియా చైర్మన్ సయ్యద్ ఖాజీం అలీ అస్మి , తెలంగాణ స్టేట్ వైస్ చైర్మన్ ఎండి అఫ్జల్ , మాస్టర్ జి. పోచయ్య రిటైర్డ్ ఎస్సైపాల్గొన్నారు.





## ఎక్సైజ్ సూపర్డెంట్‌ను కలిసిన ఐ హెచ్ ఆర్ ఓ

**టీ మీడియా,జనవరి 20,గోదావరిఖని :**
ఎన్టీపీసీ,ప్రభావిత గ్రామాలైనా,ఎల్కలపల్లి,లక్ష్మీపురం,గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆర్టీసీ ద్వారా పూర్తి సమాచారం అందించాలని సోమవారం పెద్దపల్లి జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ సూపర్డెంట్ ను కోరడం జరిగింది.కొన్ని సంవత్సరాల నుంచి అదే వృత్తిని నమ్ముకుని బతుకుతున్న గీత కార్మికులు ఇప్పుడు ఎన్టిపిసి బూడిద చెరువు కొరకు సోలార్ ప్లాంట్ కొరకు చెట్లు మొత్తం తొలగించడం ద్వారా జీవనోపాధి కోల్పోయిన గౌడ కులస్తులకు అరకొరా గా నష్టపరిహారం ఇచ్చి మీకు చెట్లపై ఎలాంటి హక్కు లేదని అంటున్నారని,నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్ కు తెలుపగా సోమవారం పూర్తి సమాచారం ఆర్టీఐ ద్వారా ఇవ్వాలని ఎక్సైజ్ అసిస్టెంట్ సూపర్డెంట్ భాస్కర్ ను కోరినట్లు తెలిపారు,తర్వాత కలెక్టరేట్ ఆఫీస్ లో పౌర సమాచార అధికారిని ఆర్టీఐ సమాచారం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎచ్ఆర్సి,పెద్దపల్లి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నామతాబాద్ కిరణ్,జిల్లా ఉపాధ్యక్షులు కర్రావుల రామరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక పనిముట్ల వల్ల ఎన్నో ప్రయోజనాలు

**టీ మీడియా, జనవరి 20, వనపర్తి బ్యూరో :**
తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మదనాపురం మండలం రామన్ పాడ్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయ రిటైర్డ్ ప్రిన్సిపాల్ కృపాకర్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రోన్ తో విత్తనాలు వెదజల్లే విధానాన్ని ప్రదర్శించడం జరిగింది. అట్టి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి , దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిన్నారెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదలైన మొదటి వర్షాకాలం పంట కాలంలో మునుపెన్నడు లేని విధంగా 66 లక్షల ఎకరాలలో 153 లక్షల టన్నుల ధాన్యాన్ని పండించగలిగినామని అన్నారు. పండించిన వరి ధాన్యాన్ని తెలంగాణ ప్రభుత్వమే కొన్నదని అందులో సన్న వడ్లకు 500 బోనస్ కూడా ఇచ్చిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఒక వ్యవసాయ రంగం పై మాత్రమే 54 వేల కోట్ల రూపాయల ఖర్చు పెట్టిందని అన్నారు.రైతులు అత్యాధునిక వ్యవసాయ పనిముట్లను వాడి లాభదాయకంగా లబ్ధి పొందాలని సూచించారు. విశ్వ విద్యాలయ శాస్త్రవేత్తలను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి, శాసన సభ్యులు మధుసూదన్ రెడ్డి శాలువాలు కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెబ్బేర్ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు గౌని బుచ్చారెడ్డి, పెబ్బేరు మండల నాయకులు హరిబాబు రెడ్డి, రఘువీర్ రెడ్డి, సోషల్ మీడియా గట్టు రాజు, మదనపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.




## ఆర్య వైశ్య మహాసభ అధ్యక్ష పోటీలో శ్యాంసుందర్

**టీ మీడియా, జనవరి 20, వనపర్తి బ్యూరో :**
తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు శ్రీశైలం మల్లికార్జున నిత్య అన్నదాన సత్రం చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ అధ్యక్ష పోటీలో ఉంటారని శ్రీశైలం మల్లికార్జున అన్నదాన సత్రం డైరెక్టర్ ఎస్ ఎల్ ఎన్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహా సభ అధ్యక్ష పోటీలో ఉన్న అభ్యర్థి మీడిదొడ్డి శ్యాంసుందర్ మ్యానిఫెస్టో అంశాలు తెలిపారు . గతంలో ఆర్యవైశ్య మహాసభలు ఎన్నికలు జరిగేవి కావని ఏరియా వైజ్ గా ఒకరికి ఇచ్చేవారని అలాంటి వ్యవస్థ లేకుండా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అభ్యర్థులుగా పోటీ చేయడానికి వెయ్యి మందిలో సభ్యత్వం ఉన్నా వారు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో ఓట్లు వేసి అధ్యక్షుని ఎన్నుకోవడానికి కృషి చేశానని శ్యాంసుందర్ చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్యులు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా విజయం సాధిస్తే హైదరాబాద్ ఉప్పల్లో ఐదు ఎకరాల స్థలంలో మహాసభ శాశ్వత భవన నిర్మాణం కొరకు కృషి చేస్తానని ప్రస్తుతం హైదరాబాద్ చింతల్ బస్తి లో ఉన్న మహాసభ భవనమును తెలంగాణ రాష్ట్రానికి 60 శాతం వచ్చే విధంగా దానికి ఖర్చును ఏపీ ఆర్యవైశ్య మహాసభ వారికి చెల్లించి భవనం స్వాధీనం చేసుకోవడానికి కృషి చేస్తానని చెప్పారు . రాష్ట్రంలో ప్రభుత్వంతో వివిధ జిల్లాల్లో నిరుపయోగంగా మండలలో ఉన్న స్థలాల్లో ఫంక్షన్ హాల్స్ నిర్మించడానికి ప్రభుత్వ పెద్దలతో సంప్రదించి నిధులు రావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## డ్రోన్‌తో వరి నాట్లు వేసే విధానానికి శ్రీకారం

**టీ మీడియా, జనవరి 20 ,దేవరకద్ర :**
దేవరకద్ర నియోజకవర్గం మదనపురం మండలం రామన్ పాడ్ గ్రామంలో డ్రోన్ ద్వారా ప్రయోగాత్మకంగా పొలంలో వరి విత్తనాలు వెదజల్లే కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపా ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, వ్యవసాయ విశ్వ విద్యాలయ శాస్త్రవేత్తలతో కలిసి పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ...ప్రస్తుతం వరి నాట్లు రైతులకు భారంగా మారాయని, నాట్లు వేయడానికి కూలీలు దొరకని పరిస్థితి నెలకొందని ఇతర రాష్ట్రాల నుంచి కూలీలను రప్పించి.. ఎక్కువ డబ్బులు చెల్లించిన నాటు వేయడానికి కూలీలు దొరకని పరిస్థితి నెలకొన్న తరుణంలో...డ్రోన్‌తో వరి నాటు విధానానికి ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు మొట్టమొదటిసారిగా ఉమ్మడి పాలమూరు జిల్లాలో మదనపురం మండలం రామన్ పాడు గ్రామంలో శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు.రైతును రాజు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. రైతులకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించిం దన్నారు. రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఇవ్వడం జరిగిందని, 26 తేదీన రైతు భరోసా వేస్తామని తెలియజేశారు.. వ్యవసాయ నిపుణుల విజ్ఞప్తి మేరకు నియోజకవర్గంలో డ్రోన్లు ఆపరేట్ చేస్తున్న యువకులకు తన సొంత నిధులతో లైసెన్స్ ఇప్పించేందుకు సిద్ధమని ఎమ్మెల్యే జియంఆర్ ఈ సందర్భంగా తెలియజేశారు.



# మోదీ సంక్షేమ పాలనే రాజ్యాంగానికి ప్రతీక

- బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ

**టీ మీడియా, జనవరి 20, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో బిజెపి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యాశాల నిర్వహించడం జరిగింది.ఈ కార్యాశాలలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 2015 నవంబర్ 26న తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించి ప్రతిఏటా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని నరేంద్ర మోడీ నాయకత్వంలో రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ గౌరవార్థం పంచ తీర్థలు జన్మస్థలం-మావు మహారాష్ట్ర, శిక్షా భూమి లండన్,దీక్షా భూమి నాగపూర్, చైతన్య భూమి ముంబై మహాపరినిర్వాన్ ఢిల్లీ లను అభివృద్ధి చేస్తున్నామని రాజ్యాంగం వర్తమానానికి భవిష్యత్తుకు మార్గదర్శని నేటి ప్రతి పౌరుడి ఏకైక లక్ష్యం అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడమే నన్న మోదీ మాటలను ఆచరణలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.
జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు బి.శ్రీశైలం మాట్లాడుతూ ఇచ్చారని రాజ్యాంగబద్ధ పాలన కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తోనే సాధ్యమని స్పష్టం చేశారు.రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గణతంత్ర దినోత్సవం వరకు చేయబట్టబోయే కార్యక్రమాలు..జనవరి 20,21 తేదీ లలో జిల్లాల వారీగా సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యాశాల నిర్వహణ. 22,23 తేదీలలో ఎస్సీ ఎస్టీ బస్తీలలో సమావేశాల నిర్వహణ..24,25 తేదీలలో కళాశాలలు ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ల సంపర్క్ రాజ్యాంగం పట్ల బీజేపీ నిబద్ధతను యువతకు వివరించాలి.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామన్ గౌడ్ చిత్తారి ప్రభాకర్ , యువ మోర్చా కదిరే మధు, బండారు కుమారస్వామి, సుమిత్రమ్మ, కే శివారెడ్డి, ముప్పూరి చెన్నయ్య, గజరాజుల తిరుమలేష్, అశ్విని రాధ , గంధం ప్రవీణ్, రాజశేఖర్ గౌడ్, కృష్ణ గౌడ్, నరసింహనాయుడు, రాయన్న సాగర్, షష్ణువర్ధన్, కావలి క్రాంతి నాయుడు, బాలు నాయక్ , ఎద్దుల రాజు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**టీ మీడియా ,జనవరి 20, దేవరకద్ర :**
దేవరకద్ర నియోజకవర్గం మదనపురం మండలం ద్వారక నగర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం, ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తామని, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ అన్నారు, ఇందులో ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామసభలలో ఇందిరమ్మ ఇండ్లకు, రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసిన, ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని తెలిపారు, అందులో భాగంగా ఈనెల 26 రిపబ్లిక్ డే నుండి 12000 రూపాయలు రైతు భరోసా వేస్తామని తెలియజేశారు. అదేవిధంగా భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12000/- వేల రూపాయలను అందజేస్తామని తెలియజేశారు.



## ఉత్తమ ప్రతిభ కనబరిచి బ్రాండ్స్ పథకం కైవసం

**టీ మీడియా, జనవరి 20, వనపర్తి బ్యూరో :**
తేదీ 18 నుంచి 20 వ జూనియర్ బాలుర అంతర్ జిల్లా అండ్ బాల్ ఛాంపియన్షిప్ రాష్ట్రస్థాయి పోటీల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం కరీంనగర్ జిల్లాలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా బాలురు హ్యాండ్ బాల్ టీం ఉత్తమ ప్రతిభ కనబరిచి బ్రాండ్స్ పథకాన్ని కైవసం చేసుకున్నారు. మొదటి మ్యాచ్ మహబూబ్నగర్16- 23 వరంగల్ మహబూబ్నగర్ జట్టు ఓటమి అయింది. రెండవ మ్యాచ్ మహబూబ్నగర్ 27-11 నల్గొండ మధ్యలో జరిగిన మ్యాచ్ మహబూబ్నగర్ విజయం సాధించింది. మూడవ మ్యాచ్ మహబూబ్నగర్29-10 హైదరాబాద్ మ్యాచ్ మహబూబ్నగర్ విజయం సాధించింది. నాలుగో మ్యాచ్ మహబూబ్నగర్29-28 ఖమ్మం జట్టుతో మహబూబ్నగర్ విజయం సాధించింది . పోల్ రన్నర్ అప్పుగా నిలిచింది. సెమీఫైనల్ లో మహబూబ్నగర్ 25-27 కరీంనగర్ జట్టుతో మహబూబ్నగర్ జట్టు ఓటమి చెందింది. మహబూబ్నగర్ ఆదిలాబాద్ జట్టుతో మహబూబ్నగర్ జట్టు మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ విషయాన్ని మహబూబ్నగర్ జిల్లా జనరల్ సెక్రెటరీ శంకర్ నాయక్ తెలియ జేశారు. జనరల్ సెక్రెటరీ శంకర్ నాయక్ మాట్లాడుతూ జూనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఇంకా బాగా ఆడి జిల్లా జట్టుకు మొదటి స్థానంలో నిలిపి జాతీయస్థాయిలో కూడా రాణించాలి. ప్రత్యేక స్పోర్ట్స్ కోటలో 2% క్రీడా కోటను విద్యా ఉద్యోగాలలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జట్టుకు మేనేజర్ గా ఎం అభిలాష్ కోచ్గా ఎం ఉమాశంకర్ వ్యాపరించారు.





## పూర్వ విద్యార్థుల అపూర్వమైన ఆత్మీయ సమ్మేళనం

**టీ మీడియా, జనవరి 20, రామకృష్ణాపూర్:**
క్యాతన్ పల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళాన్ని గద్దె రాగడి బీమా గార్డెన్లో ఘనంగా నిర్వహించారు.ముందుగా గురువులకు పూల గుచ్చాలతో స్వాగతం పలికారు.అనంతరం గురువులచే జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది.పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి విచ్చేసిన గురువులను శాలువాతో సన్మానం చేశారు.31 ఏళ్ల తర్వాత విద్యార్థులందరూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గురువులకు పాదాభివందనాలు చేస్తూ గురువులను గౌరవించారు. ఈ వేదికలో అల్ఫోన్సా స్కూల్ చిన్నారులు క్లాసికల్ డాన్స్ చేసి అందరిని ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో గురువులందరితోపాటు, విద్యార్థులు రామడుగు లక్ష్మణ్, గోరంట్ల దేవేందర్,రాజయ్య, సదానందం,ఆకుల శారద, తిరుపతమ్మ,మంజుల,రమాదేవి, వెంకటేశ్వర్లు,ఎండి సాదిక్, వీణవంక కుమార్,అఫ్జల్ లాడేన్ పూర్వ విద్యార్థులు అందరూ పాల్గొనడం జరిగింది.

## మేఘన్న చేయూత క్రింద ఆర్థిక సాయం

**టీ మీడియా, జనవరి 20, వనపర్తి బ్యూరో :**
మన నాగరాల గ్రామంలో మొదటి సెంటర్ కు చెందిన ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న తిరుపతయ్య తల్లి కోమరి వల్లమ్మ అదివారం మధ్యాహ్నం మూడు గంటలకు మరణించడం జరిగింది.ఇట్టి విషయం నాయకులు అర్ నరేందర్ రెడ్డి వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ మేఘన్న చేయూత క్రింద ఆర్థిక సాయం చేయవలసిందిగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేందర్ రెడ్డీ చేతులు మీదుగా 5000 వేలు ఆర్థిక సహాయం మేఘన్న చేయూత క్రింద అందించడం జరిగింది. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని నాయకులు హామీ ఇవ్వడం జరిగింది.



# ట్రంప్ రివెంజ్ తీర్చుకోకుండా బైడెన్ స్కెచ్

- చివరి క్షణాల్లో పలువురికి క్షమాభిక్ష
- చివరి గంటల్లో కీలక నిర్ణయం

**టీ మీడియా, జనవరి 20, ఢిల్లీ :**
సోమవారం అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. జో బైడెన్‌కు అధ్యక్షుడిగా ఇదే చివరి రోజు. అధ్యక్షుడిగా కొన్ని గంటలే మిగులున్నాయి. ఈ సమయంలో రాబోయే ట్రంప్ ప్రభుత్వం నుంచి కొందరు కీలక వ్యక్తులను రక్షించడానికి జో బైడెన్ సాహసోపేతమైన చర్యలు తీసుకున్నారు. డాక్టర్ ఆంటోనీ ఫౌచీ, రిటైర్డ్ జనరల్ మార్క్ మిల్లీ, 2021 జనవరి 6న యూఎస్ క్యాపిటల్‌పై దాడిని దర్యాప్తు చేసిన హౌస్ కమిటీ సభ్యులకు బైడెన్ క్షమాభిక్ష మంజూరు చేశారు. అంటే దీనర్థం సంబంధిత కేసుల్లో నేరానికి పాల్పడినట్లు తేలినా, ఎలాంటి చర్యలు తీసుకోరు, శిక్ష లేదా జరిమానా ఉండదు.



**బైడెన్ ఎందుకు ఇలా చేశారు?**
ఇటీవల ట్రంప్ చేసిన కొన్ని హెచ్చరికల నేపథ్యంలో బైడెన్ ఈ నిర్ణయం తీసుకున్నారని సమాచారం. ట్రంప్ తాను అధ్యక్షుడిగా ఉన్నప్పుడు, ఆ తర్వాత తనను వ్యతిరేకించిన లేదా తన చర్యలపై దర్యాప్తు జరిపిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకోవడంపై హెచ్చరికలు చేశారు. ట్రంప్ 'ఎనిమీస్ లిస్ట్' రూపొందించడం గురించి పదేపదే ప్రస్తావించారు. 2020 ఎన్నికల అవకతవకలను ప్రశ్నించినప్పుడు తనకు అండగా నిలిచిన వారినే సలహాదారులగా నియమించుకున్నారు. తనను సవాలు చేసిన వారిని శిక్షించడానికి ట్రంప్ వెనకాడడని చాలా మంది భయపడుతున్నారు.

**క్షమాభిక్ష పొందిన వ్యక్తులు ఎవరు?**
డాక్టర్ ఆంటోనీ ఫౌచీ : ఫౌచీ దాదాపు 40 ఏళ్లపాటు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అలెర్జీ అండ్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్‌కు అధిపతిగా పనిచేశారు. ఈయన 2022లో పదవీ విరమణ చేసే ముందు వరకు %జఉ౦×ణ%-19 మహమ్మారి సమయంలో బైడెన్‌కు సలహాదారుడిగా వ్యవహరించారు. మహమ్మారి సమయంలో దేశానికి నాయకత్వం వహించిన ఫౌచీ అందరి దృష్టిని ఆకర్షించారు. అయినప్పటికీ మాస్క్ ఆదేశాలు, టీకాలు వేయడం వంటి చర్యలకు మద్దతు ఇచ్చినందుకు కన్జర్వేటివ్‌ల ఆగ్రహానికి గురయ్యారు. మహమ్మారిపై తాను చేసిన వాదనకు మద్దతు ఇవ్వడానికి నిరాకరించినప్పుడు ఫౌచీని ట్రంప్ తీవ్రంగా విమర్శించారు.

**జనరల్ మార్క్ మిల్లె:**
రిటైర్డ్ జనరల్, జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ మాజీ ఛైర్మన్ మిల్లీ ట్రంప్‌ను బహిరంగంగా విమర్శించారు. ట్రంప్‌ను ఫాసిస్ట్ అని పిలిచారు. జనవరి 6 క్యాపిటల్ దాడిలో ట్రంప్ చర్యలకు సంబంధించిన ప్రాథమిక ఆధారాలు అందించారు. దీంతో ట్రంప్‌తో మిల్లీ సంబంధాలు దెబ్బతిన్నాయి.జనవరి 6 కమిటీ సభ్యులు: ఈ వ్యక్తులు క్యాపిటల్ తిరుగుబాటులో ట్రంప్ పాత్రపై దర్యాప్తు జరిపారు. ట్రంప్‌ను జవాబుదారీగా నిలబెట్టేందుకు పనిచేశారు. వారి దర్యాప్తు 2020 ఎన్నికల ఫలితాలను తిప్పికొట్టడానికి ట్రంప్ చేసిన ప్రయత్నాలను, దాడిలో ఆయన ప్రమేయాన్ని వెల్లడించాయి. కమిటీ సభ్యులు ట్రంప్ మద్దతుదారుల నుంచి బెదిరింపులు ఎదుర్కొన్నారు.ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకొన్నాక వీరిని లక్ష్యంగా చేసుకుంటారని బైడెన్ భావించారు. చట్టపరమైన, రాజకీయ దాడుల నుంచి రక్షించడం కోసం క్షమాభిక్ష మంజూరు చేశారు.

# లంకె బిందెలతో నమ్మించాడు

- లక్షలు కాజేశాడు-సీన్ కట్ చేస్తే
- సినిమా స్టైల్‌లో పూజలు



**టీ మీడియా, జనవరి 20, ఆనందపురం :**
ఓ వైపు టెక్నాలజీ ఎంతగానో అభివృద్ధి చెందుతున్నా మరోవైపు మూఢనమ్మకాలతో చాలామంది మోసపోతున్నారు. ఈజీ మనీ కోసం ఆరాటపడుతున్న వాళ్ల బలహీనతే మోసగాళ్లకు కలిసొస్తుంది. ఇలాంటి ఘటనలు ఎన్ని జరుగుతున్నా, ఎంతోమంది జైలు పాలవుతున్నా మోసపోయే వాళ్లు ఇంకా మోసపోతూనే ఉన్నారు. లంకె బిందెల పేరుతో పలువురినిమోసం చేసిన దొంగబాబా ఉదంతం విశాఖ జిల్లాలో చోటు చేసుకుంది. ఆనందపురం మండలం బంటుపల్లివారికల్లాలకు చెందిన అప్పలరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ ఘటన బయటపడింది.ఆనందపురం సీఐ సీహెచ్ వాసు నాయుడు మీడియా సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాల వెల్లడించారు. "రెండు నెలల క్రితం అప్పలరాజుకు బంధువుల ద్వారా యోగేంద్రబాబా అలియాస్? పైడిపాటి వెంకట భార్గవ్? రాఘవ (35) పరిచయమయ్యాడు. ఈ క్రమంలోనే పూజలు చేస్తే లంకె బిందెలు లభ్యమవుతాయని నమ్మించాడు. దీనికి లక్షల్లో డబ్బులు కావాల్సి ఉంటాయని తెలిపాడు. దీంతో అప్పలరాజు మరో ముగ్గురు స్నేహితులను ఇందుకోసం జత చేసుకున్నాడు. నలుగురు కలిసి బాబాకు రూ.28 లక్షలు ముట్టజెప్పారు. ఇక్కడకు వరకు బాగానే ఉంది. ఇక బాబా అసలు కథ ఇప్పుడే మొదలుపెట్టాడు .ముందస్తు ప్రణాళిక ప్రకారం దొంగబాబా ఆనందపురంలో అద్దెకు ఇల్లు తీసుకున్నాడు. ఈ క్రమంలోనే ఆనందపురం మండలం గుడిలోవలో నిర్మానుష్య ప్రాంతంలో రాళ్లు నింపిన నకిలీ లంకెల బిందెలను పాతిపెట్టాడు. అనంతరం అప్పలరాజు, ఆయన స్నేహితులను అక్కడకు పిలిపించి పూజలు నిర్వహించాడు. ఆ ప్రాంతంలో పురాతన దేవాలయం ఉండటం వల్ల బాధితులకు మరింత నమ్మకం కుదిరేటట్లు చేశాడు. పూజల అనంతరం ముందే అనుకున్న విధంగా పాతిపెట్టిన స్థలాన్ని తవ్వించాడు. లంకె బిందెలు బయటపడటంతో బాధితులు సంతోషం వ్యక్తం చేశారు .వాటిని ఆనందపురంలోని అద్దె ఇంటికి తీసుకెళ్లారు. అక్కడ పూజలు చేయాలని, అనంతరమే వాటిని తెరవాలని వారికి బాబా సూచించాడు. ఇందుకోసం మరింత డబ్బు తీసుకు రావాలని తెలిపాడు. లేకపోతే రక్తం కక్కుకుని చనిపోతారని భయపెట్టాడు. ఈ క్రమంలో వారంతా మిగతా డబ్బులు రెడీ చేసుకునేందుకు అక్కడినుంచి వెళ్లిపోయారు. డబ్బు సిద్ధం చేసుకుని ఎన్నిసార్లు ఫోన్? చేసినా బాబా ఎత్తలేదు. దీంతో వారికి అనుమానం వచ్చింది. వారు వెంటనే పోలీసులను ఆశ్రయించారు".విచారణ చేపట్టిన పోలీసులు ఏడుగురు నిందితులను అరెస్ట్? చేసి రిమాండ్?కు తరలించారు. వారి నుంచి కారు, లక్ష 75 వేల నగదు, 7 సెల్?ఫోన్లతో పాటు రాగి బిందెలను స్వాధీనం చేసుకున్నారు. దొంగబాబా పైడిపాటి వెంకట భార్గవ్?పై వివిధ పోలీస్?స్టేషన్లలో 7 కేసులున్నాయని పోలీసులు తెలిపారు.

## డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ధీరజ్ వినీల్

**టి మీడియా, జనవరి20, గుడివాడ :**
సబ్ డివిజన్ నూతన డిఎస్పీగా వి. ధీరజ్ వినీల్ సోమవారం మధ్యాహ్నం బాధ్యతలు చేపట్టారు. రాజేంద్రనగర్ లోని డీఎస్పీ కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు చేపట్టిన ధీరజ్ వినిల్ కు సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్సైలు, మరియు పోలీస్ అధికారులు పుష్పగుచ్చాలు అందిస్తూ స్వాగతం పలికారు.



## నివాళులర్పించిన ఖాదర్ పాష

**టీ మీడియా, జనవరి 20, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలం నగరాల (1)వ.సెంటర్ గ్రామానికి చెందిన ఆర్డిఓ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న తిరుపతయ్య మాతృమూర్తి. క్రీ.శే. కుమారి ( వల్లమ్మ ) ఆదివారం రాత్రి మరణించిన. విషయం తెలుసుకున్న తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు య౦ఏ.ఖాదర్ పాష ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిఆ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ జన సమితి పార్టీ వారికి అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. చంద్రశేఖర్ , మాజీ సర్పంచ్ రాధాకృష్ణ ,గొల్ల చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రం వైపు ప్రపంచ దేశాలు

- తలెత్తి చూసే సమయం ఆసన్నమైంది
- సింగపూర్ మీట్ అండ్ గ్రీట్‌లో సీఎం రేవంత్



**టి మీడియా, జనవరి20,హైదరాబాద్:**
: తెలంగాణ కల్చరల్ సొసైటీ(సింగపూర్) ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం సింగపూర్?లోని వన్ వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్?రెడ్డి విచ్చేశారు. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస రెడ్డి, డీసీసీ ప్రెసిడెంట్ రోహిణ్ కుమార్ రెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ కుందూరు, తెలంగాణ కల్చరల్ సొసైటీ(సింగపూర్) వ్యవస్థాపక అధ్యక్షులు బండ మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డిని సింగపూర్ తెలుగు ప్రజల సమక్షంలో ఆహ్వానించారు. ముందుగా సీఎం రేవంత్ రెడ్డి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనతో, స్వాగత గీతంతో ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**సీఎం రేవంత్ రెడ్డికి సత్కారం**
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో పలు రంగాలలో చేస్తున్న అభివృద్ధిని, తెలంగాణ ఔన్నత్యాన్ని భావితరాలకు అందించే ప్రణాళికను, ప్రపంచ దేశాలు రాష్ట్రం వైపు తలెత్తి చూసే సమయం ఆసన్నమైందని తెలిపారు. దానికి విదేశాలలో నివసిస్తున్న తెలంగాణ, తెలుగు ప్రజల సహాయ సహకారాలు ఉండాలని చెప్పారు. ఆ తర్వాత ఐటీ మంత్రి శ్రీధర్ బాబు డిజిటల్ రంగంలో చేస్తున్న అభివృద్ధిని వివరించారు.సీఎం రేవంత్?కు ఘనంగా సత్కారం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ఇతర సభ్యులు అతిథులు అందరినీ తెలంగాణ కల్చరల్ సొసైటీ(సింగపూర్) కమిటీ, సాంస్కృతిక కళాసారధి అధ్యక్షుడు కవుటూరు రత్నకుమార్, జీఐఐఎస్ ఛైర్మన్ అతుల్ తెముర్ణికల్ ఘనంగా సత్కరించారు.అంతకు ముందు తెలంగాణ కల్చరల్ సొసైటీ(సింగపూర్) అధ్యక్షులు గడప రమేశ్ స్వాగత ప్రసంగంతో తెలంగాణ కల్చరల్ సొసైటీ స్థాపన, తెలుగు సంప్రదాయాలు, ఆచారాలు, ఆధ్యాత్మిక తత్వాలను భావితరాలకు అందించే కృషిలో సొసైటీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. తెలంగాణ మీద ప్రేమను చూపించడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ఇతర సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.అదే విధంగా తెలంగాణ కల్చరల్ సొసైటీ వెన్నంటి ముందుండి నడిపించి, తమ సహాయ సహకారాలను ఎల్లవేళల అందించే వ్యవస్థాపక అధ్యక్షులు బండ మాధవ రెడ్డి, పూర్వ అధ్యక్షులు నీలం మహేందర్, ఎన్?ఆర్?ఐ సెల్ మంద భీంరెడ్డి, జీఐఏ గ్లోబల్ ఛైర్మన్ కల్వల విశ్వేశ్వర్ రెడ్డి, జీఐఐఎస్ ఛైర్మన్ అతుల్ తెముర్ణికల్, సాంస్కృతిక కళాసారధి అధ్యక్షుడు కవుటూరు రత్నకుమార్, కార్యక్రమానికి సహకరించిన బసిక శ్రీకాంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. 2025 క్యాలెండర్( సింగపూర్ కాలమానం ప్రకారం)ను అందరికీ పంపిణీ చేశారు. అనంతరం మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేశారు.

## స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

**టీ మీడియా, జనవరి 20, వనపర్తి బ్యూరో :**
కొత్తకోటలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం నందు జే.ఎస్. రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఐదవ తరగతిలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ప్రవేశం కొరకు విద్యార్థులకు ఉచిత శిక్షణ కార్యక్రమం ఉపాధ్యాయుడు సి.ఏ.అనిల్ , జే.అనిల్ ల సహకారంతో నిర్వహిస్తున్నారు. కాగా జె. ఎస్.ఆర్.ఫౌండేషన్ నిర్వాహకులు ఉచిత స్టడీ మెటీరియల్, నోటు పుస్తకాలు,పెన్నులు, విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు అమృతరాజు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఇంత మంచి అవకాశాన్ని ఉపయోగించుకుని చదువుకు అధిక ప్రాధాన్యత నివ్వాలని, భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సతీష్ రాజు, దయానంద రాజు,మహిమ రాజు,కర్ణ కుమార్, మోహన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.





## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**టీ మీడియా,జనవరి 21,మంచిర్యాల :**
మంచిర్యాల జిల్లా, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం, నూతన క్యాలెండర్ ఆవిష్కరణ.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పాలన అధికారి,కుమార్ దీపక్, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి,పురుషోత్తం చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ...విశ్వకర్మ యోజన పథకం రజకులు అధిక సంఖ్యలో చేసుకోవాలని కోరారు.వృత్తిదారులకు ప్రోత్సాహం కల్పిస్తామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు,జిల్లా ఉపాధ్యక్షులు ముస్కె చందర్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగెపు హనుమంతు,మందమర్రి పట్టణ అధ్యక్షులు రంగరాజుల రామ్ చందర్, తదితరులు పాల్గొన్నారు.



## మోడ్రన్ కార్పొరేషన్ అభివృద్ధి చేశాం: ఎమ్మెల్యే

**టిమీడియా, జనవరి, 20, మేడ్చల్:**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలలో సుమారు 8.69 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు, బీటీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషనను మోడ్రన్ కార్పొరేషన్గా కోట్లాది రూపాయల నిధులతోఅభివృద్ధిపరచామన్నారు.



## నీటి కుంటలో పడి ఇద్దరు విద్యార్థుల మృతి

**టి మీడియా, జనవరి20, కోసిగి:**
కోసిగి మండలం జంపాపురం గ్రామంలో నీటి కుంటలో పడి ఒకే ఇంటికి చెందిన ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన 7 తరగతి , 5 వతరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు తమ గ్రామ సమీపంలో నీటి కుంట వద్ద కాల కృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి అందులో ప్రమాదవశాత్తు పడ్డారు. ఒకరిని కాపాడేందుకు వెళ్లి మరొకరు మృతి చెందారు. ఇద్దరు ఒకటే కుటుంబాలు చెందిన వారు కావడంతో.. గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి..

## 'పచ్చటి పొలాల్లో విమానాశ్రయమా?

(మొదటిపేజీ తరువాయి..)
తెలుపుతున్న రైతులు, స్థానికులకు సంఘీభావం తెలిపారు.పరందూర్ విమానాశ్రయ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా తమ పార్టీ న్యాయపోరాటం చేపట్టడానికి వెనుకాడదని తెలిపారు విజయ్. ఆ విషయంలో రైతులకు మద్దతు ఇస్తామని చెప్పారు. జల వనరుల నాశనం కారణంగా వరదలు సంభవించే ఉందని వ్యాఖ్యానించారు. 90 శాతం వ్యవసాయ భూములు నాశనం చేసి విమానాశ్రయాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నందుకు డీఎంకేది ప్రజా వ్యతిరేక పాలనగా విజయ్ అభివర్ణించారు.అప్పుడు టంగ్స్టన్ మైనింగ్‌ను వ్యతిరేకించిన డీఎంకే ప్రభుత్వం, ఇప్పుడు పరందూర్ విమానాశ్రయంపై అదే వైఖరి ఎందుకు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. ఆ ప్రాజెక్టులో స్టాలిన్ సర్కార్?కు ఏదో లాభం ఉన్నట్లుందని ఆరోపించారు. ప్రజలు దానిని అర్థం చేసుకున్నారని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతులకు మద్దతు ఇచ్చిన డీఎంకే, ఇప్పుడు అధికారంలో ఉన్నప్పుడు వారిని వ్యతిరేకిస్తుందా అని స్టాలిన్ ప్రభుత్వంపై విజయ్ మండిపడ్డారు.

**అసలేం జరిగిందంటే?**
చెన్నై విమానాశ్రయంలో ప్రయాణికుల రద్దీ పెరగడం వల్ల ప్రత్యామ్నాయం కోసం నగర శివారులో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకొచ్చాయి. కాంచీపురం జిల్లా పరందూరు పరిసర ప్రాంతాల్లో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణం చేపట్టాలని నివేదికలు సిద్ధం చేశాయి. అనుమతులు పొంది మార్చిలోపు టెండర్లకు వెళ్లాలని చూస్తున్నాయి. అదే సమయంలో పచ్చగా ఉన్న గ్రామాల్ని నాశనం చేయవద్దంటూ అక్కడి స్థానికులు, రైతులు పెద్దఎత్తున ఆందోళనలు కొనసాగిస్తున్నారు.ప్రాజెక్టుతో 13 గ్రామాలు తీవ్ర ప్రభావానికి లోనవుతున్నాయి. అధికారుల అంచనాల ప్రకారం సుమారు 1000 ఇళ్లు పడగొట్టాల్సి వస్తుంది. ఒక్క ఏకనాపురం గ్రామంలోనే 600 ఇళ్లు పోయే ప్రమాదముంది. గ్రామంలోనే తొలిసారిగా నిరసనలు మొదలయ్యాయి. మిగిలిన గ్రామాలవారు కూడా పోరుకు సిద్ధమయ్యారు. చెరువులు, కుంటలు నాశనమవుతాయని, తమ భూములు పోతాయని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. రకరకాలుగా తమ నిరసన కొనసాగిస్తూ వస్తున్నారు. పాఠశాలలకు పిల్లల్ని పంపకపోవడం, ఎన్నికల బహిష్కరణ, రాస్తారోకోలు చేయడం లాంటివి కొనసాగిస్తున్నారు. అనేక రోజులుగా చేపడుతున్న ఆ నిరసనలతో పార్టీలు కూడా మద్దతిచ్చే పరిస్థితి వచ్చింది. ఆ నేపథ్యంలోనే ఇప్పుడు విజయ్ కూడా మద్దతు తెలిపారు.

## అటల్ పెన్షన్ యోజన రూ.10వేలకు పెంపు

(మొదటిపేజీ తరువాయి..)
పథకాన్ని తీసుకొచ్చారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీ పేరు మీద ఈ పథకాన్ని తీసుకువచ్చారు. ప్రస్తుతం ఈ స్కీమ్‌లో చేరిన చందాదారులకు గరిష్ఠంగా రూ.5000 పింఛన్ అందిస్తున్నారు. దీనినే ఇప్పుడు రెట్టింపు చేయాలని కేంద్రం సంకల్పించినట్లు తెలుస్తోంది.2024 అక్టోబర్ నాటికి 7 కోట్ల మందికి పైగా ఈ అటల్ పెన్షన్ యోజన పథకంలో చేరారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 56 లక్షలకు పైగా కొత్త చందాదారులు నమోదు చేసుకున్నారు. 18-40 వయసున్న వారందరూ ఈ స్కీమ్‌లో చేరడానికి అర్హులు. 60 ఏళ్లు దాటిన తర్వాత నెలకు రూ.1000 నుంచి రూ.5000 వరకు పింఛను పొందొచ్చు. ఇందుకోసం నెలవారీగా కొంత మొత్తం జమ చేయాల్సి ఉంటుంది. ఒకవేళ చందాదారుడు మరణిస్తే అంతే మొత్తాన్ని జీవిత భాగస్వామికి చెల్లిస్తారు. ఆ వ్యక్తి కూడా మరణిస్తే, పెన్షన్ కోసం సమకూరిన మొత్తాన్ని నామినీకి చెల్లిస్తారు. ఈ పథకంలో చేరిన వారికి పన్ను మినహాయింపులు కూడా లభిస్తాయి. ప్రభుత్వ, ప్రైవేటు, గ్రామీణ బ్యాంకులు, పోస్టాఫీసుల ద్వారా (ఆన్‌లైన్/ఆఫ్‌లైన్) ఈ పథకంలో చేరవచ్చు.

## రాష్ట్ర ప్రాజెక్టులకు ఆర్థిక సాయం

(మొదటిపేజీ తరువాయి..)
అనుసంధానం:గోదావరి నుంచి 5 టీఎంసీ నీటిని మళ్లించి మూసీ నదిని శుద్ధి చేయడం.ప్రాజెక్టు వ్యయం: ?7,440 కోట్లు.హైదరాబాద్ నగరానికి సీజంపి :హైదరాబాద్ నగరానికి 7,444 కి.మీ పొడవునా సీవరేజ్ మాస్టర్ ప్లాన్ రూపొందించబడింది.ప్రాజెక్టు వ్యయం: ?17,212.69 కోట్లు.వరంగల్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రణాళిక:రాష్ట్రంలోని రెండో అతిపెద్ద నగరం వరంగల్ కోసం సమగ్ర డ్రైనేజీ ప్రణాళిక.
ప్రాజెక్టు వ్యయం: ?4,170 కోట్లు.బందర్ పోర్ట్ నుండి హైదరాబాదు డ్రై పోర్టుకు గ్రీన్‌ఫీల్డ్ హైవే:బందర్ పోర్ట్ మరియు హైదరాబాదు మధ్య ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం. ప్రాజెక్టు వ్యయం: ?17,000 కోట్లు.సింగరేణి బొగ్గు బ్లాక్ కేటాయింపు :తెలంగాణలోని గోదావరి వ్యాలీ బొగ్గు బ్లాక్‌లను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు కేటాయించాల్సిందిగా అభ్యర్థన.సెమీకండక్టర్ మిషన్:సెమీకండక్టర్ తయారీ కోసం హైదరాబాదు అనుకూలమైన కేంద్రంగా అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టడం.మొత్తం వ్యయం: ?1,63,559.31 కోట్లు.మీ సముచిత జోక్యంతో ఈ ప్రాజెక్టులకు మంజూరులను పొందడంలో రాష్ట్రానికి సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని ఆ లేఖలో పేర్కొన్నారు.

# కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార కేసు

(మొదటిపేజీ తరువాయి..)
నిందితుడు సివిక్ వాలంటీర్ సంజయ్‌రాయ్‌ను భారతీయ న్యాయసంహితలోని 64, 66, 103/1 సెక్షన్ల కింద శనివారం దోషిగా తేల్చిన అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి అనిర్బన్ దాస్ సోమవారం మధ్యాహ్నం ఈమేరకు తీర్పు ఇచ్చారు. రూ.50 వేల జరిమానా కూడా విధించారు. అలాగే బాధితురాలి కుటుంబానికి రూ. 17 లక్షల పరిహారం చెల్లించాలని బంగాల్ ప్రభుత్వానికి ఆదేశించారు. అయితే, ఆ పరిహారం తమకు వద్దని, న్యాయం మాత్రమే కావాలని బాధితురాలి తల్లిదండ్రులు తెలిపారు.

**'కావాలనే ఇరికించారు**
కట్టుదిట్టమైన భద్రత మధ్య దోషి సంజయ్‌రాయ్‌ను సీల్దా కోర్టుకు తరలించారు. 500 మంది పోలీసులను మోహరించారు. శిక్ష ఖరారు చేయడానికి ముందు తన వాదనను వినిపించుకోవడానికి జడ్జి అతడికి అవకాశం కల్పించారు. తాను ఏ నేరమూ చేయలేదని ఈ సందర్భంగా సంజయ్ కోర్టులో చెప్పాడు. ఏ కారణం లేకుండానే తనను ఇందులో ఇరికించినట్లు వాపోయాడు. తనతో బలవంతంగా కాగితాలపై సంతకాలు చేయించారని, తాను అమాయకుడినని వాదించాడు. ఈ కేసుకు సంబంధించి పలు ఆధారాలు ధ్వంసమయ్యాయని తాను విన్నట్లు తెలిపాడు. మరోవైపు సీబీఐ తరఫు న్యాయవాది మాట్లాడుతూ ఇది చాలా అరుదైన కేసని, ఈ ఘటన పౌర సమాజాన్ని ఎంతగానో కలచి వేసిందని గుర్తు చేశారు. దోషి సంజయ్‌రాయ్‌కు ఉరిశిక్ష విధించాలని కోరారు. వైద్యులకే రక్షణ లేకపోతే ఇంకేం చేయాలని, మరణశిక్ష మాత్రమే సమాజంలో విశ్వాసాన్ని పునరుద్ధరించగలదని వాదించారు. ఇరు పక్షాల వాదనలు జడ్జి ఇది అరుదైన కేసు కాదని పేర్కొంటూ, చివరకు జీవిత ఖైదు విధించారు.

**162 రోజుల తర్వాత తీర్పు**
31 ఏళ్ల వైద్యురాలిపై కోల్‌కతాలోని ఆర్?జీ కర్ మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో గత ఏడాది ఆగస్టు 9వ తేదీన హత్యాచార ఘటన జరిగింది. వైద్యురాలి మృతదేహాన్ని ఆగస్టు 10న ఆస్పత్రి సెమినార్ హాల్‌లో గుర్తించారు. అదే రోజు సంజయ్ రాయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే కోల్‌కతా పోలీసులు కేసును తప్పుదోవపట్టిస్తున్నారని ఆరోపణలు రావడం వల్ల కలకత్తా హైకోర్టు ఈ కేసును సీబీఐకి అప్పగించింది. ఆగస్టు 14న కోల్‌కతా పోలీసుల నుంచి హత్యాచార కేసును సీబీఐ స్వీకరించింది. నిందితుడు సంజయ్‌కు లై డిటెక్టర్ టెస్?ను నిర్వహించింది. దీనిలో భాగంగా ప్రత్యేక కోర్టుకు సీబీఐ అభియోగాలు సమర్పించింది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ పేరును మాత్రమే ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. సామూహిక అత్యాచారం విషయాన్ని అభియోగ పత్రంలో ప్రస్తావించలేదు. ఘటన జరిగిన 162 రోజుల తర్వాత జనవరి 18న ఈ కేసులో తీర్పు వచ్చింది. సీల్దా కోర్టులో రహస్యంగా సాగిన విచారణలో ఇరుపక్షాల వాదనలు ఈ నెల 9న పూర్తయ్యాయి. వైద్యురాలిపై సంజయ్‌రాయ్ అత్యాచారానికి పాల్పడి, ఆ తర్వాత గొంతు నులిమి హతమార్చినట్లు సీబీఐ రుజువు చేయగలిగిందని జడ్జి పేర్కొన్నారు.ఇక ఈ కేసులో ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, తాలా పోలీస్ స్టేషన్ మాజీ ఆఫీసర్ ఇన్ ఛార్జి అభిజిత్ మండల్‌ను అరెస్టు చేసింది. సాక్ష్యాలు తారుమారుచేశారన్న ఆరోపణలపై వారు అరెస్టు కాగా, తర్వాత వారికి ప్రత్యేక న్యాయస్థానంలో బెయిల్ లభించింది. వారు అరెస్టయిన దగ్గరినుంచి 90 రోజుల్లో అనుబంధ ఛార్జ్‌షీట్‌ను ఫైల్ చేయకపోవడం వల్ల ఈ బెయిల్ లభించింది.